

"తోచీ తోచనమ్మ తోడికోడలు పుట్టింటికెళ్లిందట" అనేది పాత సామెత. ఇప్పుడు ఆ సామెతను కొంచెం మార్చుకోవచ్చు. "తోచీ తోచ నమ్మ తోడికోడలు సీరియల్ చూస్తోందట" అని.

గంగ, గోదావరి, కృష్ణ, కావేరి... మొదలైనవి అయ్యో ఖర్మ! టీ.వీ. సీరియల్ పేర్లు కాదండి నదుల పేర్లు. ఈ నదులు జీవ నదులు... ఎప్పుడూ ఎండి పోకుండా ప్రవహిస్తూంటాయి కాబట్టి వాటిని జీవనదులు అంటారు.

పోలిక కాదు కానీ ఇప్పుడు టీ.వీ. ఛానెళ్లు కూడా నిరంతరం అందరి ఇళ్లల్లో ప్రవహించడం పరిపాటి అయ్యింది. అందునా కొన్ని ధారావాహికలు ధారాళంగా పొంగి పొర్లుతున్నాయి. కాబట్టి వాటిని జీవధారావాహికలు అనొచ్చునేమో! అలాగే క్రమం తప్పకుండా వాటిలో మునకేస్తున్న ప్రేక్షకులను జీవప్రేక్షకులు అని తీరాలి.

ఆ కోవకు చెందినదే నా శ్రీమతి రాజ్యం. టీ.వీ. జనరల్ నాలెడ్జ్ తగ్గిపోతుందేమోనన్న బెంగతో ఏ రోజూ... ఏ సీరియలూ వదిలిపెట్టదు.

ఒకవేళ కరెంటు పోయి ఏదైనా అంతరాయం కలిగితే వేరే ప్రాంతం వాళ్లకి ఫోన్ చేసి మరీ

**కొవ్వలి రామకృష్ణ పరమహంస**

# అక్షరాభ్యాసం

తన జి.కె.ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటుంది. మధ్యమధ్యలో అడ్వర్టయిజ్‌మెంట్లు వచ్చినప్పుడు మాత్రం కొంచెం నాపై కనికరించి న్యూస్ చూడమని ఛానెల్ మారుస్తుంది.

తెలుగు భాషకు ప్రాచీనహోదా కల్పించాలని, లేకపోతే ఆందోళన చేపట్టి, తెలుగు భాషా ఉద్యమం చేస్తామని, కొంతమంది భాషాభిమానులు భాషోద్రేకంగా చెబుతున్నారు.

నా ప్రమేయం లేకుండానే ఛానెల్ మారింది దాని యిష్టారాజ్యంగా.

నా ఆలోచనలు సుళ్లు తిరుగుతూ... తిరుగుతూ... పాతికేళ్లు వెనక్కి వెళ్లాయి.

అప్పుడు నాకు అయిదేళ్లు... ఆ రోజు ఉగాది పండుగ. ఇల్లంతా హడావిడిగా ఉంది. సందట్లో సడేమియా అన్నట్లు నాకు 'అక్షరాభ్యాసం' చేయతలపెట్టారు మా పెద్దలు.

మా ఇంటి పురోహితులు సచ్చిదానందం గారు వచ్చారు. మా వీధిలో చిన్న పిల్లలు పది - పదిహేను మంది పోగయ్యారు. కొత్త బట్టలు వేసుకొన్నాను. ఇంటినిండా చుట్టాలు. మా తాతయ్యగారు... బామ్మ... మేనత్తలు... మేనమామలు... చాలామందే ఉన్నారు.

సచ్చిదానందంగారు తన కంచుకంఠంతో ముందుగా విఘ్నేశ్వరపూజ చేయించారు. తరువాత సరస్వతీ పూజ చేయించారు.

వెండిపళ్లెంలో నిండుగా బియ్యం పోసి పలుచగా సర్దారు. మా నాన్నగారు తన ఒళ్లో నన్ను కూర్చోబెట్టుకున్నారు. మా తాతయ్యగారు తన కుడి చేతి మధ్యవేలికి పెట్టుకున్న నవరత్నపుటుంగరం తీసి మా నాన్న చేతికిచ్చారు.

ఆ ఉంగరంతో బియ్యంలో నా కుడిచేయి పట్టుకొని బ్రహ్మగారు ఉచ్ఛరిస్తూంటే పంచాక్షరి మంత్రం -

“ఓం నమః శివాయ సిద్ధం నమః” అని మూడుసార్లు రాయించారు.

పెద్దలందరి కాళ్ళకూ నమస్కారం చేసాను. అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



ముందుగానే పొట్టోడి పుస్తకాల కొట్లో కొని ఉంచిన పలకలు - బలపాలు వచ్చిన పిల్లలందరికీ ఇప్పించారు నా చేత. చాక్లెట్లు - బిస్కెట్లు కూడా పంచాను. పిల్లలంతా అవి తీసుకొని ఎగురుకుంటూ ఇళ్లకు వెళ్లిపోయారు.

మా చిన్నమావయ్య నన్ను ఒళ్లో కూర్చో బెట్టుకొని, బుగ్గ మీద ఒక ముద్దు పెట్టుకొని, నల్లని పలకపై బలపంతో తెల్లని అక్షరం 'అ' అని రాసాడు. బలపం ఎలా పట్టుకోవాలో చూపించి 'అ' అక్షరంపై నన్ను దిద్దమన్నాడు. ఏదో తెలియని ఆనందం. ఆ రోజంతా అలా దిద్దుతూనే ఉన్నాను.

అచ్చులు... హల్లులు... గుణింతాలు... పదాలు... అ-అమ్మ, ఆ-ఆవు, ఇ-ఇల్లు, ఈ-ఈగ, ఉ-ఉడుత... ఇలా ఎన్నో వరుసక్రమంలో నేర్చుకొన్నాను.

ఐదవ తరగతిలో ఎబిసిడి...లు, ఆరవ తరగతిలో హిందీ అక్షరాలూ నేర్చుకొన్నాను.

పదవ తరగతి పూర్తయి, ఇంటర్మీడియేట్ ఇంగ్లీష్ మీడియమ్‌లో చేరాను. మార్కులు బాగా స్కోర్ చేయొచ్చని సెకండ్ లాంగ్వేజి సంస్కృతం మొక్కుబడిగా తీసుకొన్నాను. అందరు స్టూడెంట్స్ అలాగే హిందీగాని, సంస్కృతం గానీ తీసుకొంటారు.

అప్పటిదాకా సుమారు పది సంవత్సరాలు అంటే ఐదవ ఏట నుంచి పదిహేనవ ఏడు వరకూ మా చేతినుంచి ముత్యాల్లా జాలువారిన తెలుగు అక్షరాలను మాకు మేముగా మొదటి సారి అప్పుడు దూరం చేసుకొన్నాం.

కాలగమనంలో ఎరువు భాష... అయిన ఇంగ్లీష్‌ని రాబోయే కాలంలో భవిష్యత్ అవసరాల కోసం... ఇష్టం లేకపోయినా, మాకు కష్టమయినప్పటికి కుస్తీపట్టి, బట్టీపట్టి మరీ నేర్చుకొన్నాం.

ఎప్పుడైనా పండుగ సెలవులకు ఇంటికి వెళ్లినప్పుడు అమ్మ, మాలకొండయ్య కిరాణా కొట్టుకెళ్లి సరుకులుతేరా అన్నప్పుడు కందిపప్పు - 2 కిలోలు, మినపప్పు - 3 కిలోలు, పెసరపప్పు - 2 కిలోలు, పంచదార - 4 కిలోలు, ఉప్మారవ్వ - 1 కిలో... అంటూ నా మాతృభాష తెలుగులో జాబితా రాసి మురిసిపోయేవాడిని.

నాకు డబ్బు అవసరమయినపుడు, నాన్నకు ఇంగ్లీష్‌లో అర్థం కాదనో, నాకు సరిగా రాయడం రాకనో...

పూజ్యులైన నాన్నగారికి...

## 'కథాకోకిల' ఆహ్వానం

మధురాంతకం రాజారాం సాహిత్యసంస్థ ప్రతి ఏటా ఇస్తున్నట్లుగానే ఉత్తమ కథాసంపుటికి 'కథాకోకిల' పేరిట పురస్కారార్థం 2006 సంవత్సరానికి గానూ కథాసంపుటాలను ఆహ్వానిస్తోంది. ఎన్నికైన కథాసంపుటి రచయితను 5000 రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానిస్తారు. ఇందుకోసం రచయితలు తమ కథా సంపుటాలను నాలుగేసి ప్రతులను సంస్థ కార్యదర్శి డా॥ వి.ఆర్. రాసాని, 16-ఇ/17, 5చి, బాలాజీ రెసిడెన్సీ, మునిరెడ్డి నగర్, తిరుపతి వెస్ట్-2 అన్నచిరునామాకు జనవరి 30 లోగా పంపవలసిందిగా నిర్వాహకులు తెలియజేసారు.

నమస్కారములు. ఇక్కడ క్షేమంగానే ఉన్నాను. అక్కడ మీరంతా కులాసా అని తలుస్తాను. నా చదువు బాగా సాగుతోంది. కాలేజి ఫీజు మరియు నా హాస్టల్ ఖర్చుల నిమిత్తం డబ్బు త్వరలో పంపగలరు. అమ్మకు నా నమస్కారములు. అందరినీ అడిగినట్లు చెప్పగలరు. ఇట్లు... మీ ప్రియకుమారుడు అంటూ ఉత్తరాలు రాసేవాడిని.

ఎంసెట్‌లో మంచి ర్యాంకు తెచ్చుకొని, ఇంజనీరింగ్ పూర్తయిందనిపించి, దేశ విదేశాల్లో పేరుగాంచిన 'సత్యం కంప్యూటర్స్'లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా చేరాను. మంచి జీతభత్యాలు, సంఘంలో హోదా, గుర్తింపు అన్నీ సమకూరాయి.

అయితే మళ్లీ చిన్నప్పుడు నేనుదిద్దిన తెలుగు అక్షరాలతో నాకు పనిపడలేదు. దాదాపు తెలుగు భాష రాసే భాగ్యానికి పూర్తిగా దూరమయ్యాను.

కనీసం కిరాణా సరుకుల జాబితా రాద్దామన్నా... సూపర్ మార్కెట్లలో కావలిసినవి చూసి పికప్ చేసుకోవడమే.

ఇ-మెయిల్స్... ఛాటింగ్స్... ఫోన్స్... సెల్ ఫోన్స్... వగైరా సమాచార సాధనాల వలన ఉత్తరాలు రాసుకొనే సంస్కృతి దాదాపు కనుమరుగైపోయింది.

ఈ మధ్య ఒకసారి ఎందుకోగానీ నన్ను నేను చెక్ చేసుకొంటే పెన్ ఉపయోగించికూడా చాలాకాలం అయ్యిందనిపించింది.

ఆధునిక టెక్నాలజీ పుణ్యమా అని ప్రస్తుతం ఆఫీస్ అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకంకూడా చేయనవసరం లేదు. మెడలో తగిలించుకొన్న ఐ.డి. కార్డుతో పంచ్ కొడితే సరిపోతుంది.

కంప్యూటర్ కీబోర్డులు... మౌసులు... జాయ్‌స్టిక్ సాధనాలతో పనులు పూర్తయిపోతున్నాయి.

ఎవరివైనా ఫోన్ నంబర్లు... అడ్రసులు... నోట్ చేసుకోవాలంటే సెల్‌ఫోన్‌లో రికార్డ్ చేసేస్తున్నాను.

బ్యాంకు లావాదేవీలు మొత్తం నెట్ సాయంతో పూర్తయిపోతున్నాయి. ATM సెంటర్లలో డ్రా చేస్తున్నాను. ట్రయిన్ టిక్కెట్లు... ఎయిర్ టిక్కెట్లు... నెట్‌లోనే బుకింగ్ చేసేస్తున్నాను.

తెలుగు అక్షరాలే కాదు... టోటల్‌గా రాయడం అనే ప్రక్రియ దాదాపు నా విషయంలో అంతరించిపోతోందన్న మాట. తలుచుకొంటేనే ఎందుకో చాలా భయంగా అనిపిస్తోంది.

నేను చిన్నప్పుడు దిద్దుకొన్న అక్షరాలు అ... ఆ... ఇ... ఈ... లు నా చుట్టూ కలియ తిరుగుతున్నాయి.

నాలాంటి ఎందరో భాషాద్రోహుల వలన తెలుగు భాష ప్రస్తుతం అంటరానిదయ్యింది. కొన్నాళ్లకు పూర్తిగా అంతరించిపోతుందేమో!

ఆలోచనలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి... జారిపోతున్న ఫీలింగ్... దిగజారిపోతున్న ఫీలింగ్... పట్టు దొరకదా అన్న భయం.

నా అశక్తతకు కారణాలు ఏమిటి? నా మాతృభాషకు ఎందుకు దూరమయ్యాను? అంతరంగ అన్వేషణ... అలజడి మొదలయ్యింది. చిలికితేగాని వెన్న బయటపడదు. మధిస్తేగానీ అమృతం దొరకదు.

ప్రపంచంలో అన్ని దేశాల కన్నా భారత దేశంలోనే ఎక్కువ పోస్టాఫీసులు ఉన్నాయి.

తెలుగు భాషా వైభవంతో అలరారవలసిన నేను, కోరికోరి తెలుగు వైకల్యం కొని తెచ్చుకొని భాషా వికలాంగుడినయినందుకు, పూర్తిగా నా స్వయం కృతాపరాధానికి కుమిలిపోతున్నాను. ఆ దుస్థితి నుంచి బయటపడాలి.

తెలుగు భాషను రక్షించడం కాదు... ముందు నా వైకల్యం తొలగించుకోవాలి. నాకు నేనుగా కోల్పోయిన వైభవాన్ని మళ్లీ నా స్వంతం చేసుకోవాలి.

పేజీలు... పేజీలు... ఏదో రాసేయాలన్న కసి బలీయంగా కలిగింది. ఏం రాయాలో... ఎలా రాయాలో... అర్థం కావడం లేదు.

మనం కావాలని విసిరేసి, ఎక్కడో పోగొట్టుకొన్నామని ఏడుస్తూ, వేరెక్కడో వెతుక్కోవడం ఎంతవరకూ వివేకం?.

తెలుగు భాషను ఎవరూ ఉద్ధరించనూ అక్కర్లేదు. దానిని పరిరక్షించి క్రొత్త హోదాలు... ప్రాచీన హోదాలు... కల్పించనూ అక్కర్లేదు. నిర్లక్ష్యపరచకుండా... చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందాన ఏడ్వకుంటే అదేచాలు... అదే పదివేలు.

సినీతారను ఇంటర్వ్యూ చేస్తున్నాడు ఓ విలేఖరి.

"మీ వయసెంత?"

"పదహారు సంవత్సరాలు."

"కాదు... అబద్ధం చెబుతున్నారు."

"అబద్ధాలు చెప్పే అలవాటు మా ఇంటావంటా లేదు. క్రిందటి సంవత్సరం, అంతకుముందు సంవత్సరం కూడా నువ్వు ఇంటర్వ్యూ చేసినపుడు కూడా ఇదే వయసు చెప్పాను గుర్తుతెచ్చుకో..." అసహనంగా జవాబిచ్చింది ఆ తార.

ఏంరాయాలో తెలియడం లేదు. అక్షరాలు... నేను చిన్నప్పుడు ప్రేమగా... ఇష్టంగా దిద్దిన అక్షరాలు పడడంలేదు. ఇన్నాళ్లూ నేను నిర్లక్ష్యం చేసినందుకు వాటికి కోపం వచ్చిందో ఏమో!

తెల్ల కాగితంపై నల్ల యింక్ అక్షరాలు రాద్దామని అన్నీ సిద్ధం చేసుకొని కూర్చున్నాను. చేతకావడం లేదు.

"ఏంట్రా అబ్బాయ్! అంతలా ఆలోచిస్తున్నావ్. రేపు ఏకాదశి బాగుంది. కీర్తన పాపాయికి బాసర జ్ఞానసరస్వతి గుళ్లో అక్షరాభ్యాసం చేద్దాం" అన్నారు మానాన్నగారు.

"నాన్నా! నాకు కూడా అక్షరాభ్యాసం చెయ్యవా" అడిగాను. "నీకు అక్షరాభ్యాసం ఏంట్రా" అంటూ పగలబడి నవ్వారు.

"చిన్నప్పుడు చేసేఉంటారు... గుర్తులేదు... అందుకే అడిగాను" అన్నాను అమాయకంగా ముఖంపెట్టి.

బాసర – జ్ఞాన సరస్వతీ అమ్మవారి సమక్షంలో, అయ్యవార్ల మంత్రోచ్చారణ మధ్య నాన్నగారందించిన ఉంగరంతో బియ్యంలో పంచాక్షరీ మంత్రం "ఓం నమః శివాయ సిద్ధం నమః" అని మూడుసార్లు పాపాయిచేత రాయించి అక్షరాభ్యాసం పూర్తిగావించాము.

నల్లని పలకపై బలపంతో తెల్లని తెలుగు అక్షరాలు అ... ఆ... ఇ... ఈ... పాపాయికి నేర్పే నెపంతో నేను కూడా దిద్దుతున్నాను.

మనసు తేలిక పడింది. నా మాతృభాష మధు రాక్షరాలను... నా మాతృభాష మధురిమలను... ఇంకెన్నటికీ దూరంచేసుకోను. దిద్దుతూనే ఉంటాను... దిద్దుతూనే ఉంటాను... ●